
విద్యార్థులను సన్మానిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తదితరులు

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

ముషీరాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్యులు వ్యాపారానికే పరిమితం కాకుండా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ముషీరాబాద్‌లోని ఆర్యవైశ్య హాస్టల్‌లో ఉంటూ యూపీఎస్సీ ప్రిలిమ్స్‌కు శిక్షణ పొందుతున్న హరి, శ్రీనిధి, స్వామి తదితరులకు సన్మానం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ.. ఆర్య వైశ్య హాస్టల్ ట్రస్ట్ పేద విద్యార్థులకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ నాయకులు గంజి రాజమౌళిగుప్తా, రమేష్ గెల్లీ, నాయకులు సత్తయ్య, కృష్ణమూర్తి, ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించాలి

చిక్కడపల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రతిభకల విద్యార్థులను ప్రోత్స హించాలని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (అవోపా) హైదరాబాద్ నగర కమిటీ అధ్యక్షుడు రేణికుంట్ల నమశ్శివాయ, కోశాధికారి మాకం బద్రీనాథ్ అన్నారు. అవోపా ఆధ్వర్యంలో ఆదివారం సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సంస్థ కార్యాలయంలో 20 మంది ప్రతిభ కల విద్యార్థు లకు పై చదువుల నిమిత్తం మూడు వేల రూపాయల స్కాలర్‌షిప్‌లు, పేద మహిళలకు నిత్యావసర సరుకులు, ఉప్పల్‌కు చెందిన రామకృష్ణ అనే వ్యక్తికి 40 వేల రూపాయల విలువైన జిరాక్స్ మిషన్‌ను అందజేశారు. పల్లెర్ల రమేశ్, మడుపల్లి రవిగుప్తా, చక్రపాణి, సంపత్, చిదంబరం, లక్ష్మయ్య, మోహన్ పాల్గొన్నారు.

హెబ్రోన్ చర్చి వ్యవహారంలో రాజకీయం తగదు


మాట్లాడుతున్న మత్తయ్య

నల్లకుంట,, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గోల్కొండ హెబ్రోన్ చర్చిలో సొసైటీ, ట్రస్ట్ గ్రూపుల వివాదం పూర్త యిన నేపథ్యంలో మరో గ్రూపుగా లోకల్ టీమ్ ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతలు జోక్యం చేసుకోవడం తగదని క్రైస్తవ ధర్మప్రచార పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షుడు జెరుసలేం మత్తయ్య పేర్కొన్నారు. ఆదివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు రాజకీయ నేతలు తమ స్వార్థం కోసం హెబ్రోన్ చర్చిలో వివాదం సృష్టించడానికి యత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రార్థనలకు వెళ్లే క్రైస్తవులను పోలీసులు అడ్డుకోవడం తగదని, ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి చర్చిలోకి అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు.


జస్టిస్ అభినందన్‌కుమార్ శాస్త్రిని సన్మానిస్తున్న రఘురామ్‌రెడ్డి

పేద కార్మికులకు ఉచిత న్యాయసేవలు

చిక్కడపల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పేద కార్మికులకు ఉచితంగా న్యాయసేవలు అందిస్తున్నామని లేబర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.రఘురామ్‌రెడ్డి పేర్కొన్నారు. లేబర్‌కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో గణతంత్ర వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభినందన్‌కుమార్ శాస్త్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన జస్టిస్ అభినందన్‌ను సన్మానించిన రఘురామ్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం తలమానికమైందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ జీవీఎన్ భారతిలక్ష్మి, కె రాధాదేవి, మధుసూదన్, తిరుపతిరెడ్డి, కిరణ్‌కుమార్, రవియాబేగం తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, జనవరి 26(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సిటీ-1 పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ వినోద్‌కుమార్ తెలిపారు. ఐసి క్వార్టర్స్ ఫీడర్ పరిధిలోని ఆర్ అండ్ బీ ఆఫీస్, రవీంద్రనికేతన్, హెరిటేజ్ లైన్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, ఏపీఎస్ ఈబీ ఈప పరిధిలోని గోకుల్ టవర్స్, కుమ్మరిబస్తీ తదితర ప్రాంతాల్లో 12 నుంచి 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు.


వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న ముఠా జైసింహ

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ముషీరాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని అందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. డివిజన్‌లోని జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దీన్‌దయాల్‌రెడ్డి సహకారంతో రోటరీ క్లబ్, మా ఈఎన్‌టీ హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఈఎన్‌టీ వైద్య శిబిరాన్ని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రైవేటు వైద్య సంస్థలు మానవతా దృక్పథంతో పేద ప్రజలు నివసించే ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, బి.శివముదిరాజ్, శ్రీధర్‌గౌడ్, బల్లా ప్రశాంత్, బల్వంత్, మేరి, జావిద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

షబ్బేమీరజ్ పండుగను ఘనంగా నిర్వహించాలి

ముషీరాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ముస్లింలు పవిత్రంగా జరుపుకునే షబ్బేమీరజ్‌ను ఘనంగా నిర్వహించేందుకు ముషీరాబాద్‌లోని మసీదుల వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు బీఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ మైనార్టీ కమిటీ ఉపాధ్యక్షుడు సయ్యద్ సర్వర్ తెలిపారు. ఆదివారం ముషీరాబాద్‌లోని 7 ప్రధాన మసీదుల వద్ద విద్యుత్ దీపాల ఏర్పాట్లు, పారిశుధ్య పనులను నిర్వహించారు. ఉపవాస దీక్షలో ఉండి సామూహికంగా ప్రార్థనలు నిర్వహించే షబ్బేమీరజ్ రోజు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.


ఆర్‌జీ వేద పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రొఫెసర్ డి.బాబురావు

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్

నల్లకుంట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఇతర దేశాలతో పోల్చుకుంటే భారతదేశంలో యువ జనాభా అధికంగా ఉందని, అదే మన దేశానికి బలమని ఉస్మానియా విశ్వవిద్యాలయం రిటైర్డ్ ఎగ్జామినేషన్ కంట్రోలర్ ప్రొఫెసర్ డి.బాబురావు అన్నారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందన్నారు. ఆదివారం నల్లకుంట డివిజన్ న్యూనల్లకుంటలోని బ్రాహ్మణ విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ అధ్యక్షుడు మంత్రి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ ఎన్.కిషన్‌రావు, ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత లెక్చరర్ ఎస్.మోహన్‌రావులను బ్రాహ్మణ హాస్టల్ పక్షాన శాలువా కప్పి సత్కరించారు. వసతి గృహం కోశాధికారి కె.సురేష్‌చందర్‌రావు, భూపాల్‌రావు, వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.


ముషీరాబాద్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్


భరత్‌నగర్‌లో జెండాను ఆవిష్కరించిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జమాల్‌పురి నందు


భోలక్‌పూర్ పద్మశాలి కాలనీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన బీఆర్ఎస్ నగర నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు

ఘనంగా గణతంత్ర వేడుకలు

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లోని ఆయా డివిజన్‌లలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. వివిధ పార్టీలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల వద్ద జెండా వందనం చేశారు. వివిధ పాఠశాలల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకుంటూ ర్యాలీలు తీశారు. భోలక్‌పూర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎంపీ అనిల్ కుమార్‌యాదవ్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించారు. గోల్నాక డివిజన్ వడ్డెరబస్తీలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పలు డివిజన్‌లలో కార్పొరేటర్లు జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.

- (జోన్‌బృందం, ఆంధ్రజ్యోతి)

గోల్నాక డివిజన్ వడ్డెరబస్తీలో గణతంత్ర వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్. ఆయన వెంట గండికోట జనార్దన్, బి.లింగంగౌడ్, బోదాసు శేఖర్, యూసుఫొద్దీన్ తదితరులు ఉన్నారు.





గోల్నాక డివిజన్ మారుతీనగర్‌లో అంబర్‌పేట ఎస్.ఐ విజయ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బస్తీవాసులు ఎన్.లింగంయాదవ్, ఎ.సురేష్‌గౌడ్, ఎల్.సత్యనారాయణ, పాక ధర్మేందర్ ఉన్నారు.


రాంనగర్‌లోని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆయన కుమార్తె బండారు విజయలక్ష్మి, బీజేపీ నాయకులు నేతి రాజేశ్వర్‌రావు తదితరులు


ముషీరాబాద్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్


గోల్నాక డివిజన్ గంగానగర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్


కార్పొరేటర్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్


సిటీ సెంట్రల్ లైబ్రరీలో జాతీయ జెండాను ఎగురవేసిన లైబ్రరీ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శి పద్మజ, సిబ్బంది


కార్మిక కమిషనరేట్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్మికశాఖ కార్యదర్శి సంజయ్‌కుమార్ తదితరులు


బాగ్‌అంబర్‌పేటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు, కాంగ్రెస్ నేతలు


విద్యానగర్ బీసీ భవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎంపీ ఆర్.కృష్ణయ్య తదితరులు


బాగ్‌అంబర్‌పేటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి తదితరులు


రాంనగర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ కె.రవిచారి తదితరులు


దోమలగూడలో జాతీయ జెండా ఎగురవేస్తున్న కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ, సలంద్రి దిలీప్‌యాదవ్


న్యూనల్లకుంటలోని సెయింట్ మేరీ హైస్కూల్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు


ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో జాతీయ చిన్నార్లుకు స్వీట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ అమృత


రాంనగర్‌లోని కాకతీయ హైస్కూల్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవంలో సమరయోధుల వేషధారణలో పాల్గొన్న విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్ నవీన్ తదితరులు


నల్లకుంట సత్యానగర్‌లో బీసీ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు కే.పీ.మురళీకృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటంతో ర్యాలీలో పాల్గొన్న కుర్మ భిక్షపతి, కిషోర్, మహేష్


కవాడిగూడ సింగాడికుంట చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పి.లక్ష్మణ్, పోతరాజు భాస్కర్


ఇందిరాపార్కు చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగేష్


రాంనగర్ గుండూ చౌరస్తాలో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న బీజేపీ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ తదితరులు


వీఎస్టీ యూనియన్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జి.సంజీవరెడ్డి, వీఎస్టీ నాయకులు


సెల్యూట్ తిరంగ తెలంగాణ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రోయ్యూరు శేషసాయి, గీతచౌదరి, సత్యవీర్ తదితరులు



'వీఎస్టీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి'

రాంనగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): వీఎస్టీ కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తామని వీఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జి.సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని యూనియన్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. వీఎస్టీ వర్కర్స్ కె.రాజు, ఎల్.డి.పాల్, జి.నాగేష్, ఎ.ఆర్.శ్రీనివాస్‌యాదవ్, కృష్ణారెడ్డి, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎం.ఆర్.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

● శుభాకాంక్షలు



ప్రముఖ సినీనటుడు, ఎమ్మెల్యే, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ ప్రకటించిన నేపథ్యంలో ఆదివారం బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో తెలుగు యువత తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.కిరణ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

- నల్లకుంట, ఆంధ్రజ్యోతి

దక్షిణ అమెరికాలోని ఎత్తైన శిఖరంపై హైదరాబాద్ విద్యార్థి

బాలానగర్, జనవరి26 (ఆంధ్రజ్యోతి): ఆత్మ విశ్వాసం, సాధించాలనే పట్టుదల ఉంటే ప్రపంచంలో సాధించలేనిది ఏదీ లేదని చాటుతున్నాడు బాలానగర్ ఫిరోజ్‌గూడకు చెందిన విశ్వనాథ్ కార్తికేయ. 16 ఏండ్ల ప్రాయంలో 7 ఖండాలకు చెందిన 18 ఎత్తైన శిఖరాలను అధిరోహించిన కార్తికేయ ఈ నెల 22న దక్షిణ అమెరికాలోని అకోంకగ్వా(6,961 మీటర్ల) శిఖరాన్ని అధిరోహించి మరో రికార్డు సృష్టించాడు. సుచిత్రా ప్రాంతంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కార్తికేయ రానున్న మే మాసంలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎవరెస్టును అధిరోహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడు. ఇప్పటివరకు నార్త్ అమెరికాలోని డెనాలి, యూరప్‌లోని ఎల్‌బ్రస్, ఆఫ్రికాలోని కోసిజ్‌కో, ఇండియాలోని కాంగ్‌ఎటీసీ 12, ఫ్రెండ్‌షిప్ పీక్, నేపాల్‌లోని ఐస్‌ల్యాండ్‌పీక్, సౌత్ ఆఫ్రికాలోని మౌంట్ కిలిమంజారో, అంటార్కిటికాలోని విన్సన్ మాసిఫ్‌ను అధిరోహించాడు.


అకోంకగ్వాపై త్రివర్ణ పతాకంతో విశ్వనాథ్

పద్మశాలీలు ఐకమత్యంగా ఉద్యమించాలి

మంత్రి పొన్నం ప్రభాకర్


పద్మశాలీ సభలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, వేదిక నేతలు సుదేష్ తదితరులు

కవాడిగూడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు ఐకమత్యంగా కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఎన్నికల్లో పద్మశాలీలు, బీసీలు పోటీచేస్తే వారిని గెలిపించుకొని తమ హక్కులను సాధించుకోవాలని ఆయన సూచించారు. ముషీరాబాద్ నియోజకవర్గ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రతియేటా ఇందిరాపార్కులో నిర్వహించే పద్మశాలీ రాజకీయ చైతన్య వేదిక సభకు మంత్రి పొన్నం ప్రభాకర్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎంపీ రాపోలు ఆనందభాస్కర్, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఖనిజా అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి, కార్పొరేటర్లు జి రచనశ్రీ, పావని వినయ్‌కుమార్, సుప్రియానవీన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగిశెట్టి జగదీష్, బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు ఎం నాగేష్ ముదిరాజ్, ముషీరాబాద్ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు అతినగరం సుదేశ్, ఉపాధ్యక్షులు శేరుపల్లి గణేష్, బింగి నవీన్‌కుమార్ హాజరయ్యారు. పద్మశాలీ మహిళలు బోనాలు, బతుకమ్మలతో అతిథులకు స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నానని నేతన్నలకు ఎప్పుడు ఆపదవచ్చిన ఆ సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నేతలు సీతా ఆంజనేయులు. కత్తుల సుదర్శన్, కందగట్ల స్వామి, దుగ్యాల రాజు. శ్రీనివాస్, బోనం ఉర్మిళ, అర్చనపల్లి సుజాత, తలకొక్కుల సంజీవకుమార్, ఏనుగు వినయ్‌కుమార్, నవీన్‌గౌడ్ తదితరులతో పాటు పద్మశాలీ సంఘం నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.